# జీవన్‌దాన్

## అవయవదాన కేంద్రము

### హైదరాబాద్-తెలంగాణ

"మరణాన్ని తలిపించే మహాదానం అవయవదానం" అవయవదానం పై ప్రజలలో చైతన్యం తేవాలి రండి చేతులు కలపండి అవయవదానాన్ని ప్రోత్సహించండి.

మన జీవితం ఎంతో విలువైన. దాన్ని సార్థకం చేసుకోవాలి. మనిషిగా పుట్టిన ప్రతి మానవుడు చావక తప్పదు. తనవు చాలించిన తరువాత పూడ్చటమో, కాల్చడమో చేస్తారు. అందులో మన శరీరంతోపాటు మనలో ఉన్న అవయవాలన్ని ఎవరికి పనికిరాకుండా పోతాయి. అలా పనికి రాకుండా చేయడంకన్నా సాటి మనిషికి ఉపయోగపడేలా చూడటం మన అందరి తక్షణ కర్తవ్యం.

అర్థాంతరంగా మరణించి వ్యక్తుల నుండి సేకరించిన అవయవాలను అవసరమైన వారికి అమర్చే ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. "జీవన్‌దాన్".

ప్రమాదం వల్ల కానీ నివారణకాని వ్యాధులవల్ల కానీ ఒక వ్యక్తికి బ్రెయిన్‌డెడ్ సంభవిస్తే వెంటిలేటర్ సహాయంలో అవయవాలు పనిచేయడం జరుగుతుంది. ఆ అవయవాలను వేరుచేసి ఇతరులకు అమర్చడం జరుగుతుంది. బ్రెయిన్‌డెడ్ అయిన వ్యక్తి ఏమాత్రం కోలుకునే అవకాశం ఉండదు. అటువంటి అవకాశమే ఉంటే డాక్టర్లు. రోగి కోలుకునేందుకు ప్రయత్నిస్తారు. అన్ని ప్రయత్నాలు విఫలమైతేనే "బ్రెయిన్‌డెడ్" గా ప్రకటిస్తారు. కుటంబ సభ్యుల అనుమతితోనే అవయవాలు స్వీకరించే అవకాశం ఉంది. అవయవదాన్ ఏ ఒక్కరి వత్తిడితోనో జరిగేది కాదు. మీ అంతట మీరే స్వచ్ఛందంగా చేయాల్సిన పని. దీని మీద ఎలాంటి అపోహలు వద్దు.

మన దేశం ఏటా లక్షలమంది అవయవాలు పాడై ప్రాణం గుప్పిట్లో పెట్టుకొని ఎదురుచూస్తున్నారు. కానీ దురదృష్ట వశాత్తు కొన్ని వందలమంది కూడా అవయవదానానికి ముందుకు రావడం లేదు. అవయవాలు సకాలంలో దొరికితే మరింతమందికి ప్రాణ దానం చేయవచ్చు.

జీవన్‌దాన్ సంస్థ అవయవదానం గురించి ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఏర్పాటుచేసిన సంస్థ. ఈ సంస్థ జూన్ 2013 లో రాష్ట్రప్రభుత్వం ద్వారా నిమ్స్‌లో ప్రారంభించడం జరిగింది. తెలంగాణ మొత్తం నుండి 26 అస్పత్రులు ఈ సంస్థలో నమోదు చేసుకున్నాయి. అలాగే వివిధ రాష్ట్రల నుండి అవయవాల కొరకు కొన్ని వేలమంది పేర్లు నమోదు చేసుకున్నారు. ఇంకా నమోదుకాని పేషంట్లు లక్షల్లో ఉండొొచ్చని అంచనా వీరందరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని మా ఆశయాన్ని మీరందరూ కలిసి నెరవేరుస్తారని కోరుకుంటున్నాము.

---

**అవయువ దానం చేయండి,,, మరణం తరువాత కూడా జీవించండి,,,,**

మరిన్ని వివరాలకు సంప్రదించండి

**జీవన్‌దాన్ సంస్థ - నిమ్స్ ఆస్పత్రి**

స్పెశాలిటిబ్లాక్ - ఫోన్ : 040-23489494 సెల్ నెం : 88850 60092 - 88850 60093

www.facebook.com/jeevandan / www.jeevandan.gov.in